
సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,27 మార్చి 2025 8 పేజీలు

# నేడు సిఎం చంద్రబాబు పోలవరం రాక



ఏలూరు,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 27వ తేదీ గురువారం ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించేందుకు పోలవరం విచ్చేయుచున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 27వ తేదీ గురువారం ఉదయం 10గంటలకు తాడేపల్లి నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి,10.45ని.లకు పోలవరం ప్రాజెక్ట్ సైట్‌కు చేరుకుంటారు. అనంతరం ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుండి ప్రాజెక్ట్ నిర్మాణాలను పరిశీలిస్తారు. అనంతరం 11 నుండి మధ్యాహ్నం 3గంటల వరకు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులతో సమీక్షిస్తారు.అనంతరం 3.10ని.లకు పోలవరం ప్రాజెక్ట్‌సైట్‌లోని హెలిపాడ్‌కు చేరుకొని హెలికాప్టర్ ద్వారా తాడేపల్లి బయలుదేరి వెళతారు.

## ఏలూరు జిల్లాలో
# 4వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్

- పామాయిల్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం
- కలెక్టర్ల సదస్సులో సిఎంకు వివరించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి



ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి 4వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ సిద్ధంగా ఉందని ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. జిల్లా కలెక్టర్ల సదస్సు రెండవ రోజున ముఖ్యమంత్రికి ఏలూరు జిల్లాప్రగతి గురించి ముఖ్యమంత్రికి వివరించారు.జిల్లాలో పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు స్థాపించడానికి ముందుకొచ్చే వారికోసం భూములు సిద్ధంగా ఉన్నాయన్నారు. వ్యవసాయ రంగంలో, పర్యాటక రంగంలో ఏలూరు జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నట్లు ఆమెతెలిపారు.జిల్లా జిడిపిని 15శాతం లక్ష్యంగా నిర్ణయించామని, దీనిలో వ్యవసాయం నుండి67శాతం, పారిశ్రామికంగా8శాతం, 25శాతం సేవారంగాలలో అభివృద్ధి ద్వారా సాదించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్వా, ఉద్యాన వనాలు పంటలనుండి అభివృద్ధికిమంచి అవకాశాలున్నాయన్నారు.జిల్లాలో పామాయిల్ విస్తృతంగా సాగు చేయడానికి ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. ద్వారాకాతిరుమల ఆలయంతో

- తరువాయి 2లో..

# ఎరువుగా గుర్రపుడెక్క ఆకు, ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సహం

- 612 హెక్టార్లలో కొత్తగా ఉద్యాన పంటల సాగు : జిల్లా కలెక్టర్



భీమవరం,మేజర్‌న్యూస్ : సాగు నీటి కాలవల్లో విస్తారంగా పెరిగే గుర్రపుడెక్క ఆకును ఎరువుగా మార్చి సద్వినియోగం చేసుకునే దిశగా కృషి చేస్తున్నామని పశ్చిమగోదావరిజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ఈ దిశగా ముందుకొచ్చే సంస్థలకు ప్రోత్సహించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. కలెక్టర్ల సదస్సులో ఆమె తమ జిల్లా ప్రగతి గురించి వివరించారు. పశ్చి మ గోదావరి జిల్లాలో సాగునీటి కాలువల్లో గుర్రపుడెక్క ఆకు విపరీతంగా పెరుగుతుందని,ఇది సాగునీటి ప్రవాహానికి కూడా ఇబ్బందికరంగా ఉంటుందని,అయితే ఈ గుర్రపుడెక్క ఆకును ఎరువుగా మార్చేదాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా అటు గుర్రపుడెక్క ఆకు సమస్యను పరిష్కరించుకునే అవకాశాలపైన తాము పనిచేస్తున్నామని వివరించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో తలసరి ఆదాయం రూ.3.50లక్షలు సాధించాలన్నది తమ లక్ష్యమన్నారు. జిల్లాలో ఆక్వా రంగంలోగణనీయమైన ప్రగతి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

- తరువాయి 2లో..

# మహిళా పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్న సిఎం.చంద్రబాబు

–శిక్షణతో పాటు కుట్టు మిషన్లు పంపిణీ
రాష్ట్ర గృహనిర్మాణ సమాచారశాఖమంత్రి పార్థసారధి



నూజివీడు,మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే మహిళా పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ఇప్పటికే, ఉచిత దీపం పథకం, ఉచిత బస్సు, తల్లికి వందనం,అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు మహిళల పేరిట రూపొందించని ముఖ్యమంత్రి మరో అద్భుతమైన పథకానికి శ్రీకారం చుట్టారు, తద్వారా అనేక వేలమంది మహిళలకు ఉపాధి అవకాశాలు రానున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో జిల్లాలో ముఖ్యంగా నూజివీడు నియోజక వర్గములోని తెల్ల రేషన్ కార్డు కలిగిన 18 నుండి 50 సంవత్సరాలు వయసు గల మహిళా సోదరీ మణులకు నూజివీడు పట్టణంలో కూటమి ప్రభుత్వం ద్వారా కుట్టుమిషన్ల ఉచిత శిక్షణ, కుట్టు మిషన్లు హర్హులైన వారికి అందజేయబడునన్నారు ఈశిక్షణకాలంలో 75శాతం హాజరు కలిగిన వారికి సర్టిఫికెట్, ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ జేయబడునని మంత్రి తెలిపారు.ఈ శిక్షణలో ప్రవేశం కొరకు తెల్ల రేషన్ కార్డు కలిగిన 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయసు కల్గిన మహిళాసోదరులు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు దరఖాస్తులను గ్రామవార్డు

- తరువాయి 2లో..



# నేడు సిఎం పర్యటనకు రానున్న మంత్రి 'నాదెండ్ల'

ఏలూరు,మేజర్‌న్యూస్ : రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి,జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ఈనెల 27వ తేదీ ఉదయం 6.30ని.లకు విజయవాడనుండి కారులో బయలుదేరి, 1.30 ని.లకు పోలవరం ప్రాజెక్ట్ సైట్‌కు చేరుకుంటారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం మధ్యాహ్నం 3.30ని.లకు పోలవరం నుండి కారులో తిరిగి విజయవాడ బయలుదేరి వెళతారు.

## నగర పాలక సంస్థకు
# రూ.211 కోట్ల బడ్జెట్ అంచనాలు ఆమోదం





- ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు

ఏలూరు,మేజర్ న్యూస్ : నగర పాలక సంస్థ కౌన్సిల్ సర్వసభ్య ప్రత్యేక సమావేశంలో 2025-2026 సంవత్సరాల సంబంధించి నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ప్రవేశపెట్టిన 211 కోట్ల 34 లక్షల 18 వేల రూపాయల బడ్జెట్ అంచనాలను సమావేశం సభ్యుల హర్షద్వానాల మధ్య ఏకగ్రీవంగా ఆమోదించింది. బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం కౌన్సిల్‌హాల్లో బడ్జెట్ సమావేశం జరిగింది.

ఈసందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు అంచనాలను తెలియజేస్తూ ప్రారంభ నిల్వ 46కోట్ల 20లక్షల18వేలు చూపుగా,జమలు 165 కోట్ల 14 లక్షల రూపాయలు. జమలు,నిల్వ కలిపి మొత్తముగా 211కోట్ల 34 లక్షల 18 వేల రూపాయలుగా చూపడం జరిగిం దన్నారు వీటిలో ఖర్చులు 1999కోట్ల 51లక్షల85వేలు చూపగా. 2026-2027 ముగింపు నిల్వగా 11కోట్ల 82లక్షల 33 వేల రూపాయలు చూపించడం జరిగిందని మేయర్ అన్నారు. ఖర్చులు,జమలు నిల్వలకు సంబంధించిన వివరాలను మేయర్ నూర్జహాన్ పెదబాబు

- తరువాయి 2లో..

# ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం సుగమం





**– రావులపాలెం ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే సత్యానందరావు**

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం సుగమం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ తక్షణమే ప్రజల సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గంలో ప్రజలకు అనేక సమస్యలు తలెత్తయని దీంతో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని నియోజకవర్గాలలో ప్రజాదర్బార్ కార్యక్రమాలను నిర్వహించి ప్రజల సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. బుధవారం జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో 75 వినతులు వచ్చినట్లు తెలియజేశారు. భూ సమస్యలు ఉన్నాయని వీటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. తమ పరిధిలో పరిష్కారం కానీ పెద్ద పెద్ద సమస్యలను ఆర్డీఓ, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి భూ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ సత్యానందరావు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, జక్కంపూడి వెంకటస్వామి, సాధనల శ్రీను, పడాల కొండారెడ్డి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాల ఏర్పాటు కొరకు ఎమ్మెల్యేకు వినతి

**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పిచ్చుకలపాడు, ఎటపాక గ్రామ పంచాయితీలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్నత పాఠశాల లేకపోవడం వలన దాదాపుగా 500 వందల మంది పిల్లలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న భద్రాచలంకి వెళ్ళి చదువుకోవడం వలన ఈ పిల్లలు అందరికీ గత ప్రభుత్వంలో అమ్మ ఒడి రాలేదు అని, ఈసారి కూడా తల్లికి వందనం పథకం వీరికి వర్తించే పరిస్థితి లేదు అని కావున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి, లోకేష్‌కి ఈ సమస్యను తీసుకువెళ్ళి సమస్యకు పరిష్కారం చెయ్యాలని ఎంఎల్ఏ మిరియాల శిరీష భాస్కర్ ని ఎటపాక మండల టీడీపీ నాయకులు బుధవారం కోరడం జరిగింది. చింతూరు మండలం ఏర్రంపేట గ్రామంలో ఉన్న ఏరియా హాస్పటల్‌ను 50 పడకల నుండి 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చెయ్యాలని ఎంఎల్ఏ ని కోరడం జరిగింది. చింతూరు మండలం ఎర్రంపేట గ్రామంలో 5 కోట్ల రూపాయలు వ్యయంతో డిగ్రీ కాలేజీ మంజూరు చెయ్యడం జరిగింది కానీ, స్థలం విషయంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి అనుమతి ఇప్పించగలరని ఎంఎల్ఏ మిరియాల శిరీష భాస్కర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటి



చలపతి, జిల్లా నాయకులు కిలారీ వెంకన్న, అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డిపాటి ప్రసాద్, ఐ టీడిపి చాంపియన్ బాచినేని శ్రీకాంత్ పాల్గొన్నారు.

# గేట్-2025 పరీక్షల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు

**– మరిన్ని ర్యాంకులు సాధించేలా శిక్షణ**

**– యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) విద్యార్థులు గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్)–2025 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి ర్యాంకులు సాధించినవారిని ఉపకులపతి ప్రొ.సిఎస్ ఆర్‌కె.ప్రసాద్ అభినందించినట్లు యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు మాట్లాడుతూ యుసిఇకెలోని విద్యార్థులు గేట్–2025 పరీక్షల్లో జాతీయ స్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గేట్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో 9వ ర్యాంకు సాధించిన ఈసిఈ విభాగం విద్యార్థి సిహెచ్.సాయి చరణ్‌ను ఉపకులపతి ప్రత్యేకంగా అభినందించారన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఐదుగురు విద్యార్థులు వెయ్యి నుండి 20వేలలోపు ర్యాంకులు, ఈఈఈ విభాగానికి చెందిన 20మంది విద్యార్థులు 11 నుండి 50వేలలోపు ర్యాంకులు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన 9మంది విద్యార్థులు 500 నుండి 10వేలలోపు ర్యాంకులు, ఈసిఈ విభాగానికి చెందిన 28మంది విద్యార్థులు 9 నుండి 50వేలలోపు ర్యాంకులు, సిఎస్‌ఈ విభాగానికి చెందిన 15మంది విద్యార్థులు 100 నుండి 50వేలలోపు ర్యాంకులు, పెట్రోలియం ఇంజనీరింగ్ మరియు కెమికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన 9మంది విద్యార్థులు 50 నుండి 5వేలలోపు ర్యాంకులు సాధించారన్నారు. మొత్తం 86మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారని, రాబోయే కాలంలో పోటీ పరీక్షలలో జెఎన్‌టియుకె విద్యార్థులు మరిన్ని ర్యాంకులు సాధించేలా శిక్షణ ఇస్తామని ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు తెలిపారు.

# ఏలూరు జిల్లాలో 4వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్

మొదటిపేజి తరువాయి

పాటు జిల్లాలోని మిగిలిన ఆలయాలు, పొరుగు జిల్లాల్లోని దేవీపట్నం గండిపోచమ్మ ఆలయం, పాపికొండలు తదితర ప్రాంతాలన్నీ ఉదయం నుంచి సాయంత్రం లోపు చూసి వచ్చేలా ప్రణాళికలు రూపొందించి పర్యాటకులను ఆకర్షిస్తున్నామన్నారు. తలసరి ఆదాయం రూ.4లక్షలు సాధన లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నామన్నారు. జిల్లాలో మామాడి రైతులుఎక్కువగా ఉన్నారని,వారికి తగిన ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు.

# ఎరువుగా గుర్రపుడెక్క ఆకు, ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సహం

మొదటిపేజి తరువాయి

ప్రస్తుతం జిల్లాలో చేపలు, రొయ్యలసాగు 1.33లక్షలఎకరాలనుంచి 1.50లక్షల ఎకరాలకు పెంచే దిశగా పనిచేస్తున్నామ న్నారు. జిల్లాలో పశువైద్యశాలల భవనాలు చాలా వరకు శిథిలావస్థలో ఉన్నాయని వాటిని వెంటనే మరమ్మతు లు చేయడం, కొత్తవి నిర్మించడానికి సహకారం కావాలని కోరారు.

# మహిళా పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్న సిఎం.చంద్రబాబు

మొదటిపేజి తరువాయి

సచివాలయలలో, పట్టణ సచివాలయంలో మరియు మున్సిపల్ ఆఫీసు నందు మీసేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని, ఈ సువర్ణావకాశన్ని ప్రతీ మహిళా సద్వినియోగం చేసుకొని మీ బంగారు భవిషత్ కు బాట వేయాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నారా చంద్రబాబు గారి నాయకత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఈ సదవకాశాన్ని నూజివీడు నియోజకవర్గంలో ఉన్నప్రతిమహిళా ఉపయోగించుకో వాల్సిందిగా మంత్రి కొలుసు పార్థసారధి కోరారు.

# నగర పాలక సంస్థకు రూ.211 కోట్ల బడ్జెట్ అంచనాలు ఆమోదం

మొదటిపేజి తరువాయి

ఈ విధంగా తెలిపారు.ఆస్తి పన్ను,ఖాళీ స్థలాలు పన్ను,స్టాంప్ డ్యూటీ పై సర్ చార్జీలు, మార్కెట్లు ,షాపు రూమ్స్, వాటర్ చార్జీలు, డిపాజిట్లు ,అడ్వాన్సులుగాకార్పొరేషన్కు 80 కోట్ల 52 లక్షల రూపాయలు వచ్చునని అంచనా వేసేమన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్స్ గ్రాంట్లు,15 వ ఆర్థిక సంఘం గ్రాంట్లు,స్వచ్ఛభారత్ గ్రాంట్లు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ గ్రాంట్లు,ఏసిడిపి మొదలగు గ్రాంట్లు రూపేనా 84 కోట్ల 62 లక్షల రూపాయలు వచ్చిన అని అంచనా వేశామన్నారు. ఖర్చులు 199 కోట్ల 51 లక్ష రూపాయలు 85 వేల రూపాయలు చూపగా 11 కోట్ల 82 లక్షల 37 వేల రూపాయలు నిల్వ చూపించడం జరిగింది అన్నారు. నగరపాలక సంస్థకు సమకూరిన నిధుల నుండి ప్రభుత్వం నిబంధనల ప్రకారం షెడ్యూల్ కులములు నివసించి ప్రాంతాల అభివృద్ధికి, షెడ్యూలు తరగతుల వారు నివసించు ప్రాంతాల అభివృద్ధికి, స్త్రీ శిశు సంక్షేమానికి,సంక్షేమానికి, మురికివాడల అభివృద్ధికి, సాధారణ ఖర్చులు, వికలాంగులకు సంబంధించి.

మూలధనం నుండి 18 కోట్ల 10 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు. కార్పొరేషన్ కి సంబంధించిన అన్ని సెక్షన్ల అధికారులతో చర్చించి. ఆదాయం,నిల్వలు, ఖర్చులు,మిగులు నిధులు సరి చూసుకుంటూ అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్అని మేయర్ నూర్జహాన్ పెదబాబు వివరించారు. డిప్యూటీ మేయర్లు కార్పొరేటర్లు క్యాప్షన్స్ సభ్యులందరూ ఏకగ్రీవంగా బడ్జెట్ను ఆమోదించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు,చోడే వెంకటరత్నం, డిప్యూటీ మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందరాణి దుర్గాభవాని శ్రీనివాసరావు పలువురు టిడిపి వైసిపి కార్పొరేటర్లు కమిషనర్ ఏ భాను ప్రతాప్,అదనపు కమిషనర్ జి.చంద్రయ్య, డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి,ఎం.ఈ సురేంద్రబాబు అన్ని సెక్షన్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఖైదీలకు వైద్య సదుపాయాలు,పరిశుభ్రమైన నీరు,ఆహారం ఇవ్వాలి





**– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏం సునీల్ కుమార్ (ఎఫ్.ఎ.సి) సూచనలతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ బుధవారం ఏలూరులోని జిల్లా కారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ మాట్లాడుతూ కారాగారంలో ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాల పైన ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన బాధ్యత న్యాయ సేవాధికార సంస్థలకు ఉందని అందులో భాగంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని ఖైదీలకు అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన నీరు, ఆహారము అందించాలని అధికారులకు సూచించినట్లుఅవసరమైన పక్షములో ఖైదీల కుటుంబాలకు న్యాయ సహాయాన్ని ఉచితంగా అందిస్తామని తెలియజేశారు. ఆర్థికంగా వెనుకబడి న్యాయవాదిని ఏర్పాటు చేసుకోలేని ఖైదీలకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ద్వారా ఉచితముగా కేసులను వాదించడం జరుగుతుందని అలాగే ప్రతి వారంలో నాలుగు రోజులు పారా లీగల్ వాలంటీర్లు ఖైదీలతో ప్రత్యక్షంగా మాట్లాడి ఆ వివరాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తెలియజేస్తారని తద్వారా వారికి మరింత త్వరగా న్యాయ సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని కావున ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఖైదీలకు సూచించారు. అలాగే అందుబాటులో ఉన్న ఖైదీల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు,ఎటువంటి న్యాయ సహాయం అవసరమైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ప్రత్యక్షంగా గాని 08812 22455 లేదా 15100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జైలర్లు వెంకటరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అభినందనీయం



**ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**


**తాడేపల్లిగూడెం, మేజర్న్యూస్:** పల్లెల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించే దిశగా మెడికల్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జీ అభినందించారు. మోదుగుంటలో మాజీ సర్పంచ్ ఏపూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏలూరు గుడ్ సమరటీన్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, అగర్వాల్ కంటి ఆధ్వర్యంలో గుండె పరీక్షలు కంటి వైద్య పరీక్షలు జనరల్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మంది వైద్య పరీక్షలకు పాల్గొనగా 15 మందిని మెరుగైన పరీక్షల నిమిత్తం ఏలూరు రిఫర్ చేశారు. వాటితో పాటు ఉచితంగా మందుల అందించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ఏపూరి సత్యనారాయణ, కూటమి నాయకులు సిద్ధ వీర్రాజు, కట్ట జానకి, కర్నాటి పోలిరెడ్డి, గొల్లపల్లి కొండలరావు, దండు బోయిన వెంకటరమణ, వల్లేపల్లి సత్యనారాయణ, గొల్లపల్లి కొండరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 27న స్వయం ఉపాధి పథకాలకు ఇంటర్వ్యూలు

**పాలకొడేరు,మేజర్ న్యూస్ :** స్వయం ఉపాధి పథకం కింద.వివిధ కార్పొరేషన్ లకు రుణం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 27 వ తేదిన స్థానిక.మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని పాలకోడేరు ఎంపిడిఓ వి.రెడ్డియ్య తెలిపారు.కొండేపూడి బ్యాంక్ పరిధిలోని వారికి ఆ రోజు ఉదయం 11 గంటలకు, కోరుకొల్లు, మై ప, బ్యాంక్ పరిధిలోని వారికి మధ్యాహ్నం 2 గంటలకు, గరగ పర్రు బ్యాంక్ పరిధిలోని వారికి మధ్యాహ్నం 3 గంటలకు ఇంటర్వ్యూ లు జరుగుతాయని తెలిపారు.

# వచ్చే మార్చిలో అమ్మవారి జాతర

**– శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ వెల్లడి**




**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:** తాడేపల్లి గూడెం గ్రామదేవత బలుసులమ్మతల్లి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చిన శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాసు.2014లో ఎంతో ఘనంగా అమ్మవారి జాతరను నిర్వహించా మని మళ్లీ అదే విధంగా నిర్వహించే అవకాశం మనకు రావడం ఆనందదాయకమని, ఆలయ పురోహితులు ఆలోచన మేరకు గ్రామస్తులు సహకారంతో ఈకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చిన శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్. అమ్మలగన్న అమ్మ బస్సులమ్మ అమ్మవారిని ప్రతి ఒక్కరు కొలుచుకుంటే అందరికీ మంచి జరుగుతుందని అమ్మ ఆశీస్సులు ఉంటే నియోజకవర్గంలో కూడా సుభిక్షంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో శ్రీరంగం అంజి,దాట్ల జగన్నాథరాజు దనబాబు పలువురు పాల్గొన్నారు.

## నవోదయకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక





**భీమడోలు,మేజర్న్యూస్:** నవోదయ విద్యాలయ సమితి సంస్థలో ఆరవ తరగతి ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు అర్హత సాధించాలని, మండల విద్యాధికారులు శ్రీనివాసరావు, భాస్కర్ కుమార్ తెలిపారు. వీరిలో జె.ఎం.పురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదివిన మావూరి జ్ఞాన శౌర్య, భీమడోలు ప్రైవేటు పాఠశాలలో చదివిన హెచ్.బాంధవి ఉన్నారు. మా వూరి జ్ఞాన శౌర్యకు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు నిర్మలా కుమారి, మండే సుధాకర్ పరీక్షలకు అవసరమైన ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. భీమడోలుకు చెందిన బాంధవి భీమడోలు శాఖ గ్రంథాలయం సందర్శకురాలు. గ్రంథాలయానికి సమయంలో అక్కడికి ఇతర సందర్శకులు గా వచ్చిన విశ్రాంత ఉపాధ్యాయులు, గ్రంథ పాలకులు కె. శ్రీనివాసరావు తనకు పరీక్షలకు హాజరయ్యేందుకు అవసరమైన సలహాలు ,సూచనలు అందజేశారని జ్ఞాన శౌర్య తెలిపారు.

# వాహనాల పన్నులు వెంటనే చెల్లించాలి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** 2023-2024 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి రవాణా వాహనములకు చెల్లించవలసిన వాహన పన్ను వెంటనే చెల్లించాలని, లేని యడల వాహనాలను సీజ్ చేస్తామని ఉప రవాణా కమిషనర్ షేక్ కరీమ్ హెచ్చరించారు. వాహన తనిఖీ అధికారులను బృందాలుగా ఏర్పాటుచేసి ప్రత్యేక తనిఖీల ద్వారా పన్ను చెల్లించని వాహనాలపై చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ నెలలో ఇప్పటి వరకు ఏలూరు జిల్లాలో పన్ను చెల్లించని 104 రవాణా వాహనాలపై కేసులు నమోదు చేసి 6.11 లక్షల రూపాయలను అపరాధ రుసుము విధించామని, 23 వాహనాలను సీజ్ చేసినట్లు డిటిసి తెపారు. కేసు నమోదు చేసిన యెడల చట్ట రీత్యా 200 శాతం పెనాల్టీ విధిస్తామని,స్వచ్ఛందంగా 50శాతం పెనాల్టీతో త్రైమాసిక పన్నును చెల్లించ వచ్చునన్నారు.

## కురెళ్ళగూడెంలో తాళాలు వేసిన ఇంట్లో చోరీ

**భీమడోలు,మేజర్న్యూస్ :** ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులతో తిరుమల- తిరుపతి దేవస్థానానికి వెళ్లిన కురెళ్ళగూడెం గ్రామానికి చెందిన రావిపాటి సత్య శ్రీనివాస రావు ఇంట చోరీ జరిగిందని భీమడోలు ఎస్సై సుధాకర్ తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు ఈనెల 15వ తేదీన సత్య శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల తిరుపతి వెళ్లారు. కార్యక్రమాలు పూర్తయిన తర్వాత ఇంటికి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా ఇంటి తలుపులు పగలగొట్టి ఇంట్లో వస్తువులు చోరీ జరిగినట్టు గుర్తించారు. ఈ సందర్భంగా3.50 కేజీల వెండి వస్తువులు చోరీకి గురైనట్టు బుధవారం భీమడోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కంచి కామాక్షి అమ్మవారిని దర్శించుకున్న అప్పల నాయుడు



**కాంచీపురం/ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు బుధవారం తమిళనాడులోని కాంచి పురంలో స్వయంభూ వెలసిన కంచి కామాక్షి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా పరిపాలన కొనసాగిస్తుందని, ఆ అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీ పెద్దింటి అమ్మవారి హుండీ లెక్కింపు



**కైకలూరు, మేజర్న్యూస్ :** కైకలూరు మండలం కొల్లేటి కోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం నందు బుధవారం తనిఖీ అధికారి దేవాదాయ ధర్మాదాయ శాఖ గుడివాడ వారి పర్యవేక్షణలో హుండీలు తెరచి లెక్కించినారు. సదరు దేవాలయ సిబ్బంది సేవా సమితి వారిచే హుండీలు తెరచి లెక్కించగా 43 రోజులకు గాను రూ:15,25,615 ఆదాయం వచ్చినదని తెలిపారు. అలాగే గోకర్ణపురము గ్రామంలో వేంచేసియున్న శ్రీ గోకర్ణేశ్వర స్వామి వారి దేవస్థానము నందు హుండీలను తెరచి లెక్కించగా 11 నెలలు 8 రోజులకు గాను రూ:26,519 ఆదాయం వచ్చినదని ఒక ప్రకటన ద్వారా ఆలయ కార్య నిర్వహణ అధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు.

## రాట్నాలమ్మ అమ్మవారి హుండీల ఆదాయం రూ.16,14,380





**పెదవేగి, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రసిద్ధ క్షేత్రాల్లో ఒకటైన దినదినాభివృద్ధి చెందుతున్న రాట్నాగుంటలో వేంచేసి ఉన్న శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి దేవస్థానంలో బుధవారం హుండీల లెక్కింపు జరిగింది. ఏలూరు నుండి వచ్చిన పర్యవేక్షణ అధికారి వి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో హుండీలు లెక్కింపు జరిగింది. భక్తులు గ్రామ పెద్దలు సమక్షంలో జరిగిన హుండీలు లెక్కింపులో 16,14,380 రూపాయల ఆదాయం వచ్చిందని ఈవో నల్లూరి సతీష్ కుమార్ తెలిపారు. ఈ ఆదాయం 107 రోజులకు గాను లభించిందని ఆయన వివరించారు.

# నేటి సిఎం పోలవరం పర్యటనకు భారీ బందోబస్తు చర్యలు





**– జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్**

**పోలవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 27న పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా భద్రత తదితర అంశాలపై ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ సమీక్ష నిర్వహించారు. సిబ్బందికి కఠిన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సీఎం పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా,భద్రతా ఏర్పాట్లు మరింత కట్టుదిట్టంగా అమలుచేయాలని పోలీస్ బలగాలను దిశానిర్దేశం చేశారు.ముఖ్యంగా డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపట్టి, అన్ని ప్రాముఖ్యమైన ప్రాంతాలను నిశితంగా గమనించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ముఖ్యమంత్రి కాన్వాయ్ ప్రయాణించే ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయడం,అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించేందుకు చర్యలు తీసుకోవడం.పోలీస్, రెవెన్యూ, వైద్య, అగ్నిమాపక, ట్రాన్స్‌పోర్ట్, ఇతర సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో పర్యటనను ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించడం. బహిరంగ ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను వినియోగించి, నిరంతరం నిఘా పెట్టడం.ముఖ్యమైన మార్గాలలో ప్రత్యేక కమాండో బృందాలను నియమించడం. ఎటువంటి అప్రమత్తమైన పరిస్థితులకు తక్షణమే స్పందించేందుకు క్విక్ రియాక్షన్ టీమ్‌లను అందుబాటులో ఉంచాలని ఎస్పీ కె.ప్రతాప్‌శివ కిషోర్. అధికారు లకు స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. ముఖ్యమంత్రి పర్యటన కొరకు ఇద్దరు అదనపు ఎస్పీలు, డీఎస్పీలు 14మంది ఇన్స్పెక్టర్లు, 25 మంది సబ్ ఇన్స్పెక్టర్లు, ఏఎస్ఐ,మహిళ ఏఎస్సైలు 15 మంది హెడ్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్,మహిళా అడ్వాన్స్ కానిస్టేబుల్ 82 మంది, పోలీస్ కానిస్టేబుల్స్ 169 మంది మహిళా కానిస్టేబుళ్లు 31 మంది, హోంగార్డ్స్ 113 మంది సిబ్బంది,65 మంది స్పెషల్ పార్టీ సిబ్బందిని,ఇతర జిల్లాల సిబ్బంది ఈ బందోబస్తులో వినియోగిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్ సూర్య చంద్రరావు, ఎన్.ఎస్.ఎస్.శేఖర్,ఎస్‌బి ఇన్స్పెక్టర్‌మల్లేశ్వర రావు,డిఎస్పీలు పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు,ఏలూరు డిఎస్పీ డి శ్రావణ్ కుమార్,జంగారెడ్డిగూడెం డిఎస్పి రవిచంద్ర్,డిటిసి డిఎస్పీ ప్రసాద్ రావు,ఏ ఆర్‌డిఎస్‌పిచంద్రశేఖర్,ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఏఆర్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కొల్లేరును 5 నుండి 3వ కాంటూరుకు కుదిస్తామన్న హామి ఏది ?

**– పర్యావరణంతో పాటు ప్రజల ఉపాధిని కాపాడాలి**
**– 27,28 తేదీల్లో కొల్లేరు ప్రాంతంలో సిపిఎం యాత్రలు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** కొల్లేరు ప్రజల సమస్యలైన కొల్లేరును ఐదు నుండి మూడో కాంట్రురుకు కుదిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని, పర్యావరణంతో పాటు కొల్లేరు ప్రజల ఉపాధిని కాపాడాలని, కొల్లేరు ప్రజలకునష్టం కలిగించే ఎకో సెన్సిటివ్ జోన్ ఉపసంహరించు కోవాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 27,28 తేదీల్లో కొల్లేరు ప్రాంతంలో యాత్ర నిర్వహిస్తున్నట్లు సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారం కోసం రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో కొల్లేరు ప్రజలకు హామీలు ఇవ్వడం వాటిని మర్చిపోవడం సర్వసాధారణం అయిపోయిందని, పాలకుల మాటలు నీటిమూటలుగా మిగిలిపోయాయని ఆయన విమర్శించారు. 2006వ సంవత్సరంలో 120 జీవో ఆధారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణాన్ని రక్షిస్తామనే పేరుతో ఆపరేషన్ కొల్లేరును నిర్వహించి 5వ కాంటూరు లోపల ఉన్న వేలాది ఎకరాలలోని చెరువులన్నింటిని ధ్వంసం చేసి లక్షలాది మంది కొల్లేరు ప్రజల జీవనాన్ని నాశనం చేశారని అన్నారు. కొల్లేరులో రెగ్యులేటర్లు కడతామని, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, ఉపాధి కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వాలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. ఈ సమస్యలను పరిష్కరించడం మానేసి కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని అన్నారు. ఈ నిబంధనల వలన ఏలూరు జిల్లాలోని కొల్లేటి ప్రాంతమైన నిడమర్రు, ఉంగుటూరు, భీమడోలు, దెందులూరు, ఏలూరు, పెదపాడు, మండవల్లి, కైకలూరు, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఆకివీడు మండలంలోని 89 గ్రామాలపై ఈ ప్రభావం పడుతుందని అన్నారు. ఈ 89 గ్రామాల్లోని లక్షలాదిమంది ప్రజల పొట్ట కొట్టే నిర్ణయాన్ని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

– అంజలికి న్యాయం చేయాలి సిపిఎం డిమాండ్ –రాజమండ్రి కిమ్స్ బొలినేని ఆసుపత్రిలో పనిచేస్తున్న అంజలి అనే ఫార్మాసిస్టు దీపక్ అనే సూపర్వైజర్ వేధింపులు తట్టుకోలేక సూసైడ్ కు ప్రయత్నించిన ఘటనపై తక్షణం విచారణ జరిపించి అంజలికి న్యాయం చేయాలని, వేధింపులకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని రవి డిమాండ్ చేశారు. ట్రైనీ డాక్టర్‌గా పనిచేస్తున్న అంజలి స్వస్థలం ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రౌతు గూడెం గ్రామంగా తెలుస్తుందని ఆయన అన్నారు.

# అందరికి ఆదరణ పథకం ప్రయోజనాలు అందేలా చూడాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆదరణ పథకం అమలుకు కసరత్తు. పలు ప్రతిపాదనలు చేశిన విశ్వబ్రాహ్మణ వృత్తి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు. ఆదరణ పథకం అమలు ద్వారా సాంప్రదాయ వృత్తుల వారికి చేయూతనిచ్చేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తుచేస్తోంది. బిసిలలోని వివిధ కులవృత్తులపై ఆధారపడిన వారికి ఏఏపరికరాలు యంత్రాలు అవసరమో ఆయా సంఘాల ప్రతినిధుల నుండి అభిప్రాయ సేకరణకు బిసి కార్పొరేషన్ అధికారులకు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా కలక్టర్ కార్యాలయంలో విశైవబ్రాహ్మణ స్వర్ణకార కార్పెంటరి సంఘాల నాయకులతో బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పుష్పలత సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలభక్తుల శివకేశవరావు (శివ శ్రీ) వడ్రంగి పనివారల సంఘ గౌరవ అధ్యక్షులు వేముల దుర్గాప్రసాద్, ఏలూరు పట్టణ స్వర్ణకార సంఘ అధ్యక్షులు బొద్దూరి నాగభూషణం, ప్రధాన కార్యదర్శి చిట్టూరి త్రినాథ్, శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధానకార్యదర్శి మానేపల్లి నాగేశ్వరరావు, విశ్వబ్రాహ్మణ ఉద్యోగ వ్యాపారుల సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి లంకలపల్లి జగదీష్, కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి కొత్తల శివ కుమార్,ర్పెంటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కాటకోటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. స్వర్ణకారులకు సంభంధించి నగరంలో అందరికి ఆదరణపథకం ప్రయోజనాలు అందేలా చూడాలని,యూనిట్ కాస్ట్ 10లక్షల వరకు పెంచాలని కోరారు.

## కూటమి ప్రభుత్వం పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చాలి

**డిమాండ్ చేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు**



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతీ పేద కుటుంబానికి పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం,ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించి పేదల సొంతింటి కల నెరవేర్చాలని సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. బుధవారం సీపీఐ, ఏపీ మహిళా సమాఖ్య, తాడేపల్లిగూడెం పట్టణ శాఖల ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం 3వ వార్డు కనకదుర్గమ్మ ఆలయం వద్ద ఇళ్ళస్థలాలు అర్జీలు పూర్తిచేశారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ పేదలు స్వంత గృహాలు లేక అద్దె ఇళ్ళకు అద్దెలు కట్టలేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు. పేదలు అద్దె ఇళ్ళల్లో కాకుండా స్వంత ఇళ్ళలో వుండే పరిస్థితి కల్పిస్తే ప్రతీ పేద కుటుంబానికి నెలకు ఐదు నుంచి ఆరు వేల రూపాయలు వరకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. తక్షణమే పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని భీమారావు కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. సీతారాం ప్రసాద్, తాడేపల్లిగూడెం పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరావు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్డాది మేరీ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మెరిపో జాన్ రాజు, నిమ్మకాయలు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న అప్పల నాయుడు



**తిరుత్తణి /ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు బుధవారం తమిళనాడులోని తిరుత్తణిలో స్వయంభూ వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా పరిపాలన కొనసాగిస్తుందని,ఆ స్వామి వారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆయన ప్రార్థించారు. అనంతరం శ్రీ స్వామి వారి సన్నిధిలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి హుండీ ఆదాయం రూ.3లక్షల 51వేలు



**కామవరపుకోట,మేజర్ న్యూస్ :** ప్రసిద్ధిగాంచిన కామవరపుకోట శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారి హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం బుధవారం ఆలయ ప్రాంగణంలో జరిగి ంది. ఈ లెక్కింపులో రూ.3 లక్షల 51 వేల 600లు హండి ద్వా రా ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లెక్కింపు నిర్వహించారు. సంవత్సరానికిగాను ఈ ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు.

## ఇరగవరం ఉపా సర్పంచ్ పదవికి సుశీల రాజీనామా

**ఇరగవరం మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఇరగవరం పంచాయతీకి సంబందించి ఉప సర్పంచ్ పదవికి రాజీనామా అందినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ చెప్పారు. ఇరగవరమునకు చెందిన బొక్కా సుశీల వివిధ అనారోగ్య కారణాలవలన పదవి రాజీనామా చేస్తూ సర్పంచ్ కంకిపాటి శ్రీను ఆధ్వర్యంలో రాజీనామా సమర్పించినట్లు చెప్పా రు. అలాగే మండలంలోని ఐనపర్రు గ్రామానికి చెందిన సత్తి అఖిల సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు యమ్.పి.డి.ఒ.కి వ్యక్తిగతంగా రాజీనామా లేఖను అందజేసినట్లు చెప్పారు. ఈ రెండిటిని తదుపరి చర్యల నిమిత్తం జిల్లా పంచాయతీ అధికారి బి. అరుణశ్రీ కి సమర్పించినట్లు చెప్పారు.

# కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ట్రాయ్ సిఫార్సుల అమలు

## – ఎంపీ పుట్టా మహేష్‌కు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి



**ఢిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్ :** టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) సిఫార్సులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ఐ.ఎక్స్.పీ ,ఐ.ఎస్.పి మధ్య వ్యత్యాసం, ఐ.ఎస్.పీలకు ఐ.ఎక్స్.పీ కోసం లైసెన్స్ అవసరం, ఐ.ఎక్స్.పీ లైసెన్సింగ్‌లోలోటుపాట్లు, ఐ.ఎక్స్.పీ నిబంధనల కోసం తీసుకున్న ప్రణాళికాబద్ధమైన సంస్కరణలపై పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార ప్రసారాలు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా 2022 నవంబరు18న ఇంటర్నెట్ ఎక్స్ఛేంజ్ పాయింట్లు గురించి కొన్ని సిఫార్సులు చేసిందని,ట్రాయ్ ఈ సిఫార్సులను డేటా సెంటర్లు, కంటెంట్ డెలివరీ నెట్‌వర్క్లు, ఇంటర్‌కనెక్ట్ ఎక్స్ఛేంజ్‌ల ద్వారా డేటా ఎకానమీని అభివృద్ధి చేయడానికి సూచించిందని అయితే ట్రాయ్ ఇచ్చిన సిఫార్సులు ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. విధానపరమైన అంశం కాబట్టి ఎప్పుడు అమలు అవుతుందో చెప్పడం కష్టమని, ఇంటర్నెట్ ఎక్స్ఛేంజ్ పాయింట్ అనేది వివిధ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు ఒకరితో ఒకరు ఇంటర్నెట్ ట్రాఫిక్‌ను మార్పిడి చేసుకునే ప్రదేశమని, ఐ.ఎక్స్.పిలలో నెట్‌వర్క్ స్విచ్‌లు ఉంటాయని, ఇవి కనెక్ట్ అయిన ఐ.ఎస్.పిల మధ్యడేటా మార్పిడి చేయడంలో సహాయపడతాయని, అయితే, ఐ.ఎక్స్.పిలు నేరుగా వినియోగదారులకు ఇంటర్నెట్ సేవలను అందించవని కేంద్ర మంత్రి బదులిచ్చారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు చేపట్టండి

# అధికారులకు ఎంపీపీ కోర్స పోచమ్మ ఆదేశం



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున గ్రామాలలో తాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఎంపీపీ కోర్సా పోచమ్మ ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కోర్స పోచమ్మ అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని అన్నారు. వేసవికాలం ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడంతో ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలోని ఇప్పటికీ పూర్తికాని రైతు భరోసా కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రతి అధికారి గ్రామాల్లో పర్యటించి సంబంధిత శాఖ సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్, జడ్పిటిసి మల్లం వసంతరావు. వైస్ ఎంపీపీ ఉప్పల లలిత కుమారి. సోమగాని శ్రీనివాసరావు. ఎంపీటీసీ నాళి శ్రీనివాస్. సర్పంచ్ లు ఎంపిటీసీలు వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

# అభయారణ్యంలో అక్రమంగా చేపల పట్టుబడి





## – కోట్ల విలువైన మత్స్య సంపద పట్టివేత

## – అడ్డుకోలేని అటవీ శాఖ అధికారులు

**కైకలూరు,మేజర్ న్యూస్,** అడ్డగోలుగా చేపల సాగు కోట్లాది విలువైన మత్స్య సంపద పట్టివేత.. అడ్డుకోలేని అటవీ శాఖ అధికారులు. ఇటీవల, సుప్రీం కోర్టులో దాఖలైన పిటీషన్ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచింది. మూడు నెలల లోపు ఆక్రమణలు తొలగించి, బౌండరీ ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్ట్ ఆదేశాలు స్పష్టంగా ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో అలసత్వం కనిపిస్తోంది. ఇదిలా ఉండగా మరో ప్రక్క కొల్లేరులో చేపల,రొయ్యలు పట్టుబడులు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి, కైకలూరు మండలం వడ్లకూటి తిప్ప గ్రామంలో కొల్లేరు అభయారణ్యంలో 50 ఎకరాల చేపల చెరువులో బుధవారం కోట్ల విలువైన మత్స్య సంపదను నాయకులు గ్రామ పెద్దల అండదండలతో బహిరంగంగానే తరలిస్తున్నారు. ఒకప్పుడు పక్షుల కిలకిల రావాలతో అలరించిన కొల్లేరు సరస్సు నేడు కళావిహీనమైంది. అక్రమార్కుల కబంధహస్తాలలో చిక్కుకుంది. అభయారణ్యం రక్షణకు ఎన్ని చట్టాలు ఉన్నా అవి ఫైళ్ళకే పరిమితం అవుతున్నాయి. చట్టాలను అమలు చేయాల్సిన అటవీ అధికారులు అధికార యంత్రాంగం అవినీతి ముసుగులో అక్రమార్కుల చేతుల్లో కీలుబొమ్మలా మారిపోతుంది. అక్రమార్జనే లక్ష్యంగా కొల్లేరు మాఫియాకు కొమ్ము కాస్తుంది. ఓటు బ్యాంక్ రాజకీయాల క్రమంలో రాజకీయ నేతలు సైతం అక్రమార్కుల ఆగడాలను పెంచి పోషిస్తున్నారు. దేశంలోనే అతి పెద్ద మంచినీటి సరస్సు. ప్రతినిధులకు కాసులు కురిపించే ఆదాయ వనరు. ఏ పార్టీ అధికారంలో ఉన్న కొల్లేరులో కలెక్షన్ చాలా కామనే, చెరువుకోక రేటు. గ్రామానికి ఒక కలెక్షన్ ఏజెంట్. నీకెంత?నాకెంత? అన్నట్టు సాగుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ చేపల రొయ్యలు అక్రమ పట్టుబడులను నిలుపుదల చేయాలని పలువురు కోరుతున్నారు.

– అనేక నిర్మాణాలు

– కొల్లేరులో అక్రమార్కులకు రాచబాట పరుస్తుంది. ప్రభుత్వ శాఖలే ఆర్ అండ్ బి శాఖ అయితే ఏకంగా చేపల రొయ్యల చెరువులకు సీడ్.ఫీడ్. మత్స్య సంపద తరలించేందుకే అనువుగా రహదారులు నిర్మిస్తుంది. ఏకంగా 6.8 టైర్ల వాహనాలు వెళ్లేందుకు వీలుగా రోడ్డు వెడల్పు చేస్తుంది. కానీ ఇక్కడ ఉన్న ప్రజల రాకపోకల కోసమే నిర్మాణాలని అధికారులు సమర్థించుకునే ప్రయత్నం చేసిన చట్ట ప్రకారం ఇక్కడ నిర్మించాల్సింది కచ్చా రోడ్లే కానీ ఆర్ అండ్ బి శాఖ ఏకంగా కంకర్ తార్ రోడ్డు వేస్తుంది. అసలు వీటికి అనుమతులు ఎవరు ఇచ్చారంటే సమాధానమే ఉండబోదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొల్లేరు లోని అక్రమాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

# ఎయిడ్స్ నివారణకు ముందస్తు చర్యలు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :**ఎయిడ్స్ సోకిన తర్వాత ఇబ్బంది పడటం కన్నా, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవటం ద్వారా ఆరోగ్యవంతులుగా కొనసాగవచ్చునని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఇదే క్రమంలో,ఆరోగ్య సూత్రాలు పాటించటం, నైతిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వటం వంటి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ఎయిడ్స్ నుంచి రక్షణ పొందవచ్చునని, ఎయిడ్స్, లెప్రసీ,క్షయనివారణ కార్యక్రమ జిల్లాఅధికారి ఎం.నాగేశ్వరరావు అన్నారు.పూళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద . హెచ్ఐవి టెస్ట్ కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. దీనికోసం ప్రత్యేకించిన మొబైల్ వ్యాన్ సిబ్బంది టెస్టులు చేయడంతో పాటు, వ్యాధి విస్తరణ, నిర్ధారణ కార్యక్రమాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అరుణ జ్యోతి, ఎం పి హెచ్ ఓ. కిషోర్ పాల్గొన్నారు.

# సంపాదనలో రెండు శాతం పేదల కోసం

## వ్యాపారవేత్త షేక్ బులి మస్తాన్



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** ఏడాది పొడవునా వ్యాపారాలలో సంపాదించిన రెండు శాతం సొమ్మును రంజాన్ మాసంలో పేదలకు నిత్యవసరాలు, దుస్తులు అందజేస్తామని వ్యాపారం వేత్త, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ బులి మస్తాన్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కుటుంబం తరపున బుధవారం పేదలకు నిత్యవసరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా రంజాన్ సందర్భంగా సుమారు 500 కుటుంబాలకు నిత్యవసరాలు అందజేస్తామని అన్నారు. ప్రసిద్ధి చెందిన పురాతన జ మీద మసీద్,పంజా సెంటర్, మసీద్ చిన్న మసీద్,మర్కస్ కాల్వ పక్కన మసీదు, వైయస్సార్ కాలనీ మసీదు నుండి ముస్లిం పేద మహిళలకు రంజాన్ త్రోఫా అందించారు. మహిళలతో పాటు పెద్ద సంఖ్యలో ముస్లిం పెద్దలు హాజరయ్యారు.ఈ ఆపి షాప్ ఇమామ్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఉపవాస దీక్షలు ప్రాధాన్యత వివరించారు. సాటి వారిని ఆదుకోవడం కోసం జకాత్ దానం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోషేక్ షేక్ అన్సారి, మొహిద్దీన్, అంజుమాన్ కమిటీ సభ్యులు దావూద్ ఖాన్ బడే వల్లి, మౌలాలి ఖాన్,లైన్ ఇన్స్పెక్టర్ అమీర్ మొబిన్,పెద్ద మసీద్ ఆఫీసాబ్ ఆలీ,చిన్న మసీద్ పాలకొల్లు జానీ పలువురు పలువురు కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# అధికారులతో ప్రభుత్వ విప్ నాయకర్ సమీక్ష



**నరసాపురం, మేజర్ న్యూస్ :** తాగునీటిసమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జనసేనపార్టీ కార్యాల యంలో ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, డ్రయిన్స్, కన్జర్వెన్సీ తదితర శాఖలకు చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో త్రాగు,సాగు నీటి కొరత తగ్గించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే సార వ పంటకు సాగునీరు అందించేందుకు ముందస్తు ప్రణాళిక రూపొందిం చాలన్నారు. ఈ సమావేశంలో నీటి సంఘాల అధ్యక్షులు, డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ గుబ్బల మార్రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేటి ముఖ్యమంత్రి పర్యటన కోసం పటిష్టమైన ఏర్పాట్లు






**– పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించి,సమీక్షించిన జిల్లా ఎస్పీ , జేసి**

**పోలవరం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు ను 27వ తేదీ గురువారం పర్యటిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలను ఎస్పీ కెపిఎస్ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పరిశీలించారు. బుధవారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో సీఎం పర్యటించే పలు ప్రాంతాల్లో ఏర్పాట్ల పరిశీలన చేశారు. ఈ నెల 27వ తేదీన పోలవరం లో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఎస్పీ కెపిఎస్ కిషోర్, జెసి పి.ధాత్రిరెడ్డి,అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో పర్యటించిన అనంతరం అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. పోలవరం ప్రాజెక్ట్ వ్యూపాయింట్ వద్ద నున్న హెలీప్యాడ్ ఏర్పాట్లు, ముఖ్యమంత్రి ప్రాజెక్ట్ పనులు సందర్శించే ప్రాంతాలైన అప్పర్ కాఫర్ డాం,గ్యాప్ 1, డయాఫ్రమ్ వాల్,వైబ్రో కంప్యాక్షన్ ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు.

ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి వారికి కేటాయించిన విధులలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా అధికారులందరూ సమన్వయంతో తగు జాగ్రత్తలు తీసుకొని ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్ర రావు,జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఎం.వి.రమణ,పోలవరం డిఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, డీయం సివిల్ సప్లైస్ వి.శ్రీలక్ష్మి,డి ఎస్ వో ప్రతాపరెడ్డి,డిసిహెచ్ డా.పాల్ సతీష్,జిల్లా ఫైర్ ఆఫీసర్ సి హెచ్.రత్నబాబు, ఏపి ఈపిడిసిఎల్ ఎస్ఈ పి.సాల్మన్ రాజు,పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాలల న్యాయమండలిలో సభ్యుల నియామకానికి దరఖాస్తులు

భీమవరం,మేజర్ న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లాలో రక్షణ, ఆదరణ కరువైన పిల్లలు, నేరారోపణ చేయబడిన పిల్లల కేసులను పరిష్కరించేందుకు జిల్లా బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయమండలిలో సభ్యులను నియమించుటకు అర్హత గల అభ్యర్థులనుండి దరఖాస్తులను కోరుచున్నట్లు విజయవాడ ప్రాంతీయ పర్యవేక్షణ తనిఖీ అధికారి సి.హెచ్ వెంకటపతిరాజు ఒక ప్రకటనలో కోరారు. ఆంధ్రప్రదేశ్ బాలల సంక్షేమము,సంస్కరణల సేవలు ,వీధి బాలల సంక్షేమ శాఖ సంచాలకులు విజయవాడ కార్యాలయం నుండి పూర్తి నోటిఫికేషన్ వివరాలను https://wdcw.ap.gov.in వెబ్ సైట్ నందు పొందుపరచడం జరిగిందన్నారు. విద్య అర్హతలు, తదితర వివరాలను, దరఖాస్తు ఫారంను వెబ్సైట్ నుండి పొందవచ్చునన్నారు. ఆసక్తిగల,అర్హత గల అభ్యర్థులు ఏప్రిల్ 9వ తేదీలోగా డైరెక్టరు, బాలల సంక్షేమము, సంస్కరణల సేవలు,వీధి బాలల సంక్షేమ శాఖ,విజయవాడకు దరఖాస్తులను పంపవలసిందిగా తెలియజేయడం జరిగింది. ఏదైనా సమాచారం కొరకు విజయవాడ ప్రాంతీయ పర్యవేక్షణ తనిఖీ అధికారి సిహెచ్. వెంకటపతిరాజు సెల్ నెంబర్ 91000-45417 నందు సంప్రదించాలని ఆ ప్రకటనలో సిహెచ్ వెంకటపతి రాజు తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో గాయపడిన పాప కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్ వితరణ



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** మండలం గత కొద్ది రోజుల క్రితం దేశవరం గ్రామానికి చెందిన చిన్నా పాప మంటలో పడి బాడీ అంత కాలిపోయిన విషయం విదితమే. అ పాప కోసం చింతలపూడి హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా విరాళాలు సేకరించడం జరిగింది. అనేక మంది అధికారులు, రాజకీయ నాయకులు,ప్రజలు ముందుకు వచ్చి రూ.11,500లు దాతల ఆర్థిక సహాయం వచ్చింది. అ డబ్బును బుధవారం గోరింకాల భారతి పాప మేనమామకి అందించడం జరిగింది.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

**కోమటితిప్ప నార్త్ గ్రామంలో రూ.40 లక్షలతో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం, మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వ పాలన అందిస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం కోమటితిప్ప నార్త్ గ్రామంలో సుమారు రూ 40 లక్షలతో వెంకటతిప్ప హేబీటేషన్ లోని పిఆర్ రోడ్ నుండి కె ఆంజనేయులు ఇంటి వరకు (వయా) యంపిఈయస్ స్కూల్ వరకు సిసి రోడ్డుకు ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం రవాణా, మౌలిక సదుపాయాల కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ స్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో భూ సమస్యలు పరిష్కారించాలి : సిపిఎం




**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** ఏజెన్సీలో భూ సమస్యల పరిష్కరించాలని ప్రధాన రహదారులు, కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య యాత్ర ముగింపులో భాగంగా సిపిఎంఆధ్వర్యంలో మండలంలోని కోట రామచంద్రపురం ఐటీడీఏ వద్ద మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ అధ్యక్షతన బుధవారం ధర్నా నిర్వహించారు. సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏరవి మాట్లాడుతూ ఏజెన్సీలో విద్యా వైద్యంపై నిర్లక్ష్యం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ గిరిజనులకు చెందాల్సిన వేల ఎకరాలు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని అన్నారు. భూ సమస్యలు పరిష్కారం చేయాల్సినరెవిన్యూఅధికారులు గిరిజనేతరులకు అనుకూలంగా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. పోడు భూములను సాగు చేస్తున్న గిరిజన పేదలకు అటవీ హక్కు చట్ట ప్రకారం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి, మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్, జీలుగుమిల్లి మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు,జిల్లా కమిటీ సభ్యులు ఎ ఫ్రాన్సిస్, రైతు కూలి సంఘం నాయకులు సోమరాజు లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే మెగా డి ఎస్ సితో కాకుండా ఏజెన్సీ స్పెషల్ డి ఎస్ సి ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏఓ రామారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలోజు నాగేశ్వరావు, బొరగం భూ చంద్రరావు, చంద్రు బుల్లెమ్మ,తామ బాలరాజు,ఎస్ సాయి కృష్ణ, వెట్టి వీరయ్య,టి శాంతి,ఎం పోశమ్మ,పి రాజు, కెశ్రీను,ఎం చలపతి ,టి వెంకటలక్ష్మి,పి.శేకర్, గంగులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మార్కెట్ పాట



**నరసాపురం,మేజర్‌న్యూస్** :పురపాలక సంఘమునకు సంబంధించి 2025-26వ ఆర్థిక సంవత్సరమునకుగాను రోజువారి మార్కెట్ నందు కూరగాయలు, పండ్లు, కాయలు, పురపాలక సంఘ పరిధిలో గల రోడ్డు మార్జినులందు గొడ్ల కబేళా యందు ఫీజులు వసూలు చేసుకొను హక్కు చేపల మార్కెట్ తో సహా గుత్తకు ఇచ్చుటకు ఈనెల 24 న పాట నిర్వహించారు. పాటదారులు బహిరంగ వేలం నందు పాటలు పాడియుండ నందున వేలం పాటను వాయిదా వేయుచూ తిరిగి ఈనెల 29న నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య ప్రకటించారు. కానీ అనివార్యకారణముల వలన బహిరంగ వేలమును ఈనెల 27 వ తేదీ గురువారం ఉదయం 11.00 లకు నిర్వహించబడునని కమిషనర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున పాటదారులు అందరూ బహిరంగ వేలంలో పాల్గొనవలసినదిగా ఆయన కోరారు.

## డి.ఎస్.సి కోచింగ్ కొరకు ఎస్.సి.,ఎస్.టి అభ్యర్థులకు వెబ్ ఆప్షన్ సర్వీస్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఫేజ్-2 ఉచిత డి.ఎస్.సి కోచింగ్ కొరకు ఎంపిక అయిన ఎస్.సి., ఎస్.టి అభ్యర్థుల వివరాలు జ్ఞానభూమి, https://mdfc.apcfss.inవెబ్ సైట్‌నందు పొందుపరచినట్లు సాంఘీక సంక్షేమ శాఖ జెడి వి.జయ ప్రకాష్ బుధవారం తెలిపారు. కావున ఎంపిక అయిన అభ్యర్థులు ఈ నెల 28 లోపు మీ లాగిన్‌లో (కోచింగ్ సెంటర్ పేరు ప్రాధాన్యత వారిగా) వెబ్ఆప్షన్ ఇవ్వవలసిందిగాను,ఫేజ్-1లో ఎంపిక అయిన వారికి ఎటువంటి వెబ్ ఆప్షన్ మార్చుకొనుటకు అవకాశం లేదని ఆయన తెలిపారు.

## ఆప్కోలో కొత్త వస్త్రాలపై 30శాతం,ఎంపిక చేసిన వాటిపై 45శాతం డిస్కౌంట్

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉగాది,రంజాన్ పండుగలను పురస్కరించుకొనిరాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం సరి కొత్త వస్త్రాలపై 30శాతం డిస్కౌంట్ ,ఎంపిక చేసిన చేనేత వస్త్రాలపై 45శాతం డిస్కౌంట్ ను ఇస్తున్నట్లు ఆప్కో రాజమండ్రి మండల వాణిజ్య అధికారి బి.హరి ప్రసాద రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సి.ఆర్ రెడ్డి షో రూమ్,నేత బజార్ భవనం, సి.ఆర్ రెడ్డి కళాశాల ఎదురుగా గల ఆప్కో విక్రయ శాలలలో పై ఆఫర్ లు అందించనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలందరూ ఆప్కో విక్రయ శాలలు సందర్శించి తమకు కావలసిన రాజమండ్రి, బందరు ,వెంకటగిరి, మాధవరం, చీరాల, ఉప్పాడ చీరలు,షర్టింగ్ ,దోవతులు, దుప్పట్లు, లుంగీలు, టవల్స్ మొదలగు చేనేత వస్త్రాలు కొనుగోలుచేసి చేనేత వస్త్ర పరిశ్రమను ప్రోత్సహించి చేనేత కార్మికులను ఆదరించాలని కోరారు.

## విద్యార్థులకు వసతులు కల్పించటనికి దాతలు ముందుకు రావాలి



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** పాఠశాలలో విద్యార్థులకు వసతులు కల్పించటనికి దాతలు ముందుకు రావాలి అని ముక్కంపాడు ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ నాయక్ అన్నారు. చింతలపూడి మండలం ప్రగడవరం ముక్కంపాడు గ్రామంలో వేసవి కాలంలో అంగన్వాడీ, పాఠశాల విద్యార్థుల కు ఫ్యాన్ లేక ఇబ్బందులు తెలుసుకొని చింతలపూడి మానవతా స్వచ్ఛంద సంస్థ సహాయ సహకారాలతో ఫ్యాన్లు బహుహు కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు అందరూ సహకరిస్తే మంచి ఫలితాలు వస్తాయి అని అన్నారు.విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వెంకమ్మ, ఆయా తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతికి సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన







**ఏలూరు, మేజర్ న్యూస్ :** పాస్టర్ పగడాల ప్రవీణ్ ది ముమ్మాటికి హత్య అని, దానిని ప్రమాదంగా చిత్రీకరించడం దుర్మార్గం అని నేషనల్ దళిత జేపీసీ చైర్మన్ పెరిగే వరప్రసాదరావు పేర్కొన్నారు. బుధవారం రాత్రి స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్లో పాస్టర్ ప్రవీణ్ మృతి ఘటనను నిరసిస్తూ, అందుకు సంఘీభావంగా క్రైస్తవులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఆయన మిస్టరీ మర్డర్ పై సమర్థవంతమైన విచారణ జరిపి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పెరికె వరప్రసాదరావు డిమాండ్ చేశారు. కొవ్వూరు టోల్గేట్ దాటేటప్పుడు సిజి ఫుటేజ్‌లో బ్రదర్ పగడాల ప్రవీణ్ బాగానే ఉన్నారని, టోల్గేట్ దాటిన తరువాత రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించడం దుర్మార్గమని పలువురు పాస్టర్లు పేర్కొన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించి దర్యాప్తును వేగవంతం చేయాలని,ఇటీవల క్రైస్తవులపై, చర్చిలపై, దళితులపై, మహిళలపై దాడులు దౌర్జన్యాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. క్రైస్తవులకు రక్షణ కల్పించాలని,మత స్వేచ్ఛ,హక్కుల రక్షణ కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

పగడాల ప్రవీణ్ అంతర్జాతీయ సువార్తికులని, ఎంతో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని పాస్టర్లు వివరించారు. అనంతరం క్యాండిల్స్ వెలిగించి డాక్టర్ పగడాల ప్రవీణ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మన్నా చర్చి బిషప్ ఎలీషా రాజు,ఐ సీఎం బిషప్ జాన్ ఎస్‌డి రాజు,బిషప్ బీరపోగు యోహాను పి.వి.రాజు,పాస్టర్ శ్యాంబాబు పలువురు దైవ సేవకులు,ఏలూరు సిటీ పాస్టర్స్ ఫెలోషిప్ పాస్టర్లు పాల్గొన్నారు.

## రోగుల పట్ల భాధ్యతయుతంగా వ్యవహరించాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జి.గీతబాయి**



**ఇరగవరం,మేజర్ న్యూస్:** రోగుల పట్ల భాధ్యతయుతంగా వ్యవహరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జి.గీతబాయి అన్నారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులుకు (అవుట్ పేసెంట్) ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అవుట్ పేసెంట్లు, ప్రసవ సేవలు అందించడంలో సేవభావం కలిగి ఉండాలని చెప్పారు. వ్యాధినిర్ధారణ,(ల్యాబ్ )సేవలు మెరుగుపర్చాలని సూచించారు.ఎన్.సి.డి., సి.డి.సేవలు పనితీరును పరిశీంచి తగు సూచనలు అందించారు. ఆరోగ్య అధికారులు, సిబ్బంది, ఆరోగ్య సేవలు కల్పనలో చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు.జాతీయ ఆరోగ్య సేవకార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాలలో ప్రసవలు ఎక్కువ అయ్యేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రిలో పారిశుద్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కోరారు. అనంతరం రికార్డు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వి.ఎల్.క్రాంతిరెడ్డి, ఆసుపత్రి సిబ్బందిపాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానాలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాజమండ్రి ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో మంగళవారం మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల అనుమానాలు ఉన్నాయని ఆంధ్ర ప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ ఫౌండర్ పాస్టర్ జీవన్ కుమార్ అన్నారు. ఏలూరు నగరంలోని సత్రంపాడులో ఉన్న గేస్సేమనే సెంట్రల్ చర్చ్ నందు విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాదులో నివాసం ఉండే ప్రవీణ్ పగడాల రెండు తెలుగు రాష్ట్రాల్లో పర్యటిస్తూ దేవుని ప్రార్ధనలు చేస్తుంటారని విజయవాడ నుంచి రాజమండ్రి వెళుతుండగా రాజమండ్రి పరిసర ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం బాధాకరమైన విషయం తెలిపారు. పాస్టర్ మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకొని పాస్టర్ మృతి పట్ల అనుమానాలను నివృత్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏలూరు సిటీ అసెంబ్లీ పాస్టర్ అసోసియేషన్ చిక్కాల జోసెఫ్, పలువురు పాస్టర్లు మాట్లాడారు.

## చింతపాడుకు తపన ఫౌండేషన్ ద్వారా మంచినీటి ట్యాంకర్

**- అందించిన గారపాటి చౌదరి**



**మండవల్లి, మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లాలో నీటి ఎద్దడి ప్రాంతాల్లో ఉచిత ట్యాంకర్లు ఏర్పాటు చేసి తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి సీతారామాంజనేయ చౌదరి చేస్తున్న సేవలు అభినందనీయమని బిజెపి నాయకులు గుమ్మడి చైతన్య అన్నారు. బుధవారం మండవల్లి మండలం చింతపాడు పరిసర ప్రాంతాల్లో నీటి ఎద్దడి ప్రాంతాల్లో ఉచిత త్రాగునీరు అందించేందుకు స్థానికుల విజ్ఞప్తి మేరకు తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి స్పందించి అందజేసిన తపన ఫౌండేషన్ మంచినీటి ట్యాంకర్‌ను చింతపాడు గ్రామంలో బిజెపి నాయకులు గుమ్మడి చైతన్య చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా గుమ్మడి చైతన్య మాట్లాడుతూ 2008 నుండి తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి సీతారామాంజనేయ చౌదరి తాగునీరు, విద్య కు అధిక ప్రాధాన్యం ఇచ్చి చేస్తున్నటువంటి సేవా చేస్తున్నారని గారపాటి చౌదరి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కీర్తి వెంకట రాంప్రసాద్ , సర్పంచ్ ఘంటసాల మహావిష్ణు,రుద్రరాజు సత్యనారాయణ రాజు, ముంగర ఏడుకొండలు పుల్లపురు గ్రామం పెద్ద కాట్రగడ్డ శంకర్రావు, కొవ్వాడలంక గ్రామ పెద్ద ఘంటసాల రాములు, ఘంటసాల వెంకట నాగరాజు, సైదు ఆనంద్ బాబు,బండి దివాకర్, తానంకి నాగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పనులకు 644 మంది కూలీలు హాజరు

**ఇరగవరం,మేజర్ న్యూస్ :** మండలంలోని ఉపాధిహామి పథకంలో 20 గ్రామాల నుండి 644 మంది కూలీలు హాజరైనట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ చెప్పారు. ఉపాధి కూలీల అధికంగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలోని పేకేరు, రేలంగి,కొత్తపాడు గ్రామాలలో ఆధార్ క్యాంప్‌లు ఏర్పాటు చేసినట్లు యమ్. పి.డి.ఒ చెప్పారు.

## 28, ఏప్రిల్ 3 తేదీలలో బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

**భీమడోలు, మేజర్‌న్యూస్:** ఉపాధి సోపాన పథకం 2024-25- ఆర్థిక సంవత్సరానికి గాను బి. సి కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి. ఈనెల 28, ఏప్రిల్ 3వ తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తెలిపారు. భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వేదికగా మండల పరిధిలోని వివిధ బ్యాంకర్లు తమ దత్తత గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తారని తెలిపారు. వీటికి 1610 మంది దరఖాస్తు చేసుకున్నారని అన్నారు.

28వ తేదీ ఉదయం భీమడోలు, మధ్యాహ్నం అంబర్పేట గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. ఇదేవిధంగా ఏప్రిల్ 3వ తేదీన ఉదయం ఆగడాల లంక, చెట్టున్న పాడు, మల్లవరం, పూళ్ళ గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులకు,మధ్యాహ్నందుద్దేపూడి, కోడూరు పాడు, గుండుగొలను,పొలసానిపల్లి,సూరప్పగూడెం గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

## సీఎం పర్యటన ఏర్పాటు పరిశీలించిన మంత్రి రామానాయుడు

**జగన్ నిర్వాకం వల్లే**
**కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణమని ఆరోపణ**



**పోలవరం,మేజర్ న్యూస్:** పోలవరం ప్రాజెక్ట్ పనులు పరిశీలనకై వస్తున్న చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు.గతంలో చంద్రబాబు 18 నెలలు కష్టపడి డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే, జగన్ విధ్వంసం చేశాడు.జగన్ నిర్వాకం వల్ల కొత్తగా 990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మించాల్సి వస్తోంది.గత ఐదేళ్ల పోలవరం ఆలస్యం కావడం వల్ల రాష్ట్రం ఆర్థికంగా 50వేల కోట్ల రూపాయలు నష్టపోయాం.కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చంద్రబాబు కేంద్రాన్ని ఒప్పించి 12,157 కోట్ల రూపాయలు నిధులు సాధించారు.

చంద్రబాబు కృషితోనే పోలవరం ప్రాజెక్ట్ కు, నేటికి రూ. 5052 కోట్ల నిధులు అడ్వాన్స్‌గా రావడం జరిగింది.

నాడు జగన్ ప్రభుత్వం కేంద్రం విడుదల చేసిన పోలవరం రియంబర్స్మెంట్ నిధులను సైతం దారిమళ్లించి ప్రాజెక్ట్‌ను విధ్వంసం చేసింది.నేడు డబుల్ ఇంజన్ సర్కార్ ఫలితాలు, పోలవరం పనుల ప్రగతిలో కనిపిస్తున్నాయి.అంతర్జాతీయ నిపుణుల కమిటీ, సి డబ్ల్యూ సి, పిపిఏలను లను ఎప్పటికప్పుడు సమన్వయపరచుకుంటూ 2027 డిసెంబర్ కు ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పూర్తి చేసేలా, డిజైన్స్‌కు అనుమతులు తీసుకుంటు న్నామని డాక్టర్ రామానాయుడు వెల్లడించారు.

# పెండింగ్ పనుల వేగవంతానికి చర్యలు చేపట్టండి



– రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి వినయ్‌కు ఎంపీ విజ్ఞప్తి

**దిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ హైవేకి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని రోడ్డు రవాణా,జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి వినయ్ కుమార్‌కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఈ మేరకు దిల్లీలోని కార్యాలయంలో అదనపు కార్యదర్శి వినయ్ కుమార్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారు.

– **ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో** – నూజివీడు నుంచి ముసునూరు మీదుగా ఏలూరుకు వెళ్లే ఎన్.హెచ్–216 హెచ్ రహదారిలో ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి ఫ్లై–ఓవర్ నిర్మాణం, ఎన్.హెచ్–216 రహదారిలో 70.385 వద్ద ఉన్న కల్వర్టు నిర్మాణం, మచిలీపట్నం ఓడరేవుకు కార్గో రవాణా చేసే వాహనాల వల్ల ఏర్పడే భారీ ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తుక్కులూరు నుంచి నూజివీడు మున్సిపల్ ఏరియా చివరి వరకు ఇరువైపులా 6 కి.మీ సర్వీస్ రోడ్డు కనెక్టివిటీ, నూజివీడు నుంచి ముసునూరు మీదుగా ఏలూరు కూడలి వరకు ఫ్లైఓవర్ నిర్మాణం, తుక్కులూరు వద్ద నుంచి హనుమాన్ జంక్షన్ మీదుగా నూజివీడు 216 హెచ్ రహదారి 69 కి.మీ వరకు మరో ఫ్లైఓవర్ నిర్మాణం, జీలుగుమిల్లి నుంచి కొవ్వూరు వయా కన్నాపురం వరకు ప్రతిపాదిత జాతీయ రహదారి 365 బీబీ ప్రాజెక్ట్ హైవే అలైన్‌మెంట్‌ను కన్నాపురం ఆనుకుని బైపాస్ రోడ్డుగా మార్చారని, కాబట్టి పాత అలైన్‌మెంట్‌ను పునఃపరిశీలించాలని, కైకలూరు నియోజకవర్గంలోని వడ్లమన్నాడు– పెదలంక వయా గురువాయుపాలెం, సంతోషపురం, భాస్కరావుపేట, పెదలంక ఎస్.హెచ్–304,ఎస్.హెచ్–231పరిధిలోని వడలి– తాడినాడ, భీమవరం– గుడివాడ, కైకలూరు–కలిదిండి రహదారుల విస్తరణ, అభివృద్ధికి సిఆర్ఐఎఫ్ పథకం కింద రూ.289.00 కోట్లు మంజూరు, నూజివీడు, చింతలపూడి, పోలవరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో శిధిలావస్థకు చేరి దెబ్బతిన్న సింగిల్ లేన్ రహదారులను డబుల్ లేన్‌గా 7 మీటర్లు మేర అభివృద్ధి, రవికంపాడు, చింతలపూడి, దిగవల్లి– వలసపల్లి రహదారుల విస్తరణకు సిఆర్ఐఎఫ్ నిధులు రూ.101 కోట్లు మంజూరు, ఎన్ హెచ్ 216ఎ, 365బీజీ, ఎన్ హెచ్ 16పై లింగగూడెం, కమలాపురం, రాఘవాపురంలో పామాయిల్ రైతులు పండించిన పంట ఉత్పత్తులు తరలించడానికి వీలుగా కనెక్టివిటీ రోడ్డు నిర్మాణం, ఖమ్మం నుండి దేవరపల్లి ఎన్.హెచ్ 365 బీజీ గ్రీన్‌ఫీల్డ్ హైవే అభివృద్ధి నేపథ్యంలో కనెక్టివిటీ రోడ్డు నిర్మాణం, ఏలూరు జిల్లా పరిధిలోని ఖమ్మం–దేవరపల్లి 365 బిజి నేషనల్ హైవే గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ వెంబడి సర్వీస్ రోడ్ల నిర్మాణం, ఖమ్మం–దేవరపల్లి ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంలో ఉన్న 4–లేన్ యాక్సెస్–నియంత్రిత హైవే,చింతలపూడి మండలం గురుబట్లగూడెం నుంచి రేచర్ల–గురవాయిగూడెం వరకు సర్వీస్ రోడ్ల నిర్మాణం, దెందులూరు మండలం సీతంపేట ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, గుండుగొలను నుండి కొవ్వూరు రోడ్డు వరకు ఎన్. హెచ్–16లో సీతంపేట జంక్షన్ వద్ద 4 మీటర్ల ఎత్తు బాక్స్ కల్వర్ట్ లేదా పీయుపీ, సీయుపీ నిర్మాణం, గుండుగొలను దేవరపల్లి–కొవ్వూరు జంక్షన్లో ఓవర్‌బ్రిడ్జి మధ్య సర్వీస్ రోడ్డు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, రైల్వే ఓవర్ బ్రిడ్జి నుండి గుండుగొలను వరకు నిర్మించిన సర్వీస్ రోడ్ల వెంబడి లైటింగ్‌ను మెరుగుపరచడం, ఉంగుటూరు నియోజకవర్గంలోని గుండుగొలను, భీమడోలు, కూరెళ్లగూడెం, పూళ్ల, కైకరం, చేబ్రోలు, నారాయణపురం, ఉంగుటూరు రెండు కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్, సబ్ వేల నిర్మాణం,ఏడు బ్లైండ్ స్పాట్ ప్రాంతాల్లో సర్వీసు రోడ్డుతో కలిగిన ఫ్లై ఓవర్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రతిపాదనలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అదనపు కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు.అదనపు కార్యదర్శి వినయ్ కుమార్ సానుకూలంగా స్పందించిన అభివృద్ధి పనులకు నిధుల మంజూరు,సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు.

## ట్రైనీ డాక్టర్ అంజలి ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోండి

### శాసనసభ్యులు చిర్రి బాలరాజు





**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** ట్రైనీ డాక్టర్ అంజలి ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు డిమాండ్ చేశారు. జీలుగుమిల్లి మండలం రౌతుగూడెం గ్రామానికి చెందిన ట్రైనీ డాక్టర్ అంజలి విధి నిర్వహణలో ఉండగా ఆత్మహత్యాయ త్నానికి పాల్పడింది. తనను ఆ పరిస్థితికి కల్పించిన వ్యక్తులను శిక్షించాలని హోం శాఖ అధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు.

ప్రస్తుతం ఆమె పరిస్థితి ఎలా ఉంది అంటూ కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆరా తీశారు.ఆమె త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలాగేబాధితురాలికి న్యాయం జరిగేలా చూడాలని ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై విచారణకు డిమాండ్





**భీమవరంలో శాంతి ర్యాలీ – తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎపి క్రిస్టియన్ ప్రొటెక్షన్ అసోసియేషన్ చైర్మన్, ఎండి ఇష్మాయేలు, రాజేష్ కన్నా అన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిపైన, పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ప్రకాశంచౌక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయ సూపరింటెండెంట్ కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజమండ్రి ధవళేశ్వరంకు చెందిన వ్యక్తులు క్రైస్తవులను దూషిస్తూ శిలువను కూల్చివేయాలంటూ సోషల్ మీడియాలో పోస్ట్ లు పెట్టడం దారుణమని,శిలువను అపహాస్యం చేస్తూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇటువంటి వారిపై వెంటనే చర్యలు తీసుకుని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.పాస్టర్ ప్రవీణ్ మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందర్ కుమార్, సీనియర్ దళిత నాయకులు కేసి రాజు, వైజె ప్రసాద్‌రాజు, కెసురేష్, పురుషోత్తం, కె డేవిడ్ రాజు, ఎస్ శివాజీ,బిరాజు, తోట ఆదాము, ఎం సల్మాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై కూటమి ప్రభుత్వం దృష్టి : రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ 'బొరగం'



**బుట్టాయగూడెం,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు మండలంలోని బూసరాజుపల్లి క్యాంపు కార్యాలయంలో బుధవారం గ్రీవెన్స్ ఏర్పాటు చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని రోడ్లు, మంచినీరు, ఆర్ అండ్ ఆర్ పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ నియోజకవర్గంలోని ప్రజలు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు నిర్మించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజాపాలన దిశగా కొనసాగుతుందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు గంగిరెడ్ల మేఘలాదేవి, బుట్టాయ గూడెం మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు గద్దె అబ్బులు,బొబ్బర ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## పవన్ వస్తున్నారనే ప్రచారం నిజం కాదు : ప్రభుత్వ విప్ నాయకర్



**నరసాపురం, మేజర్ న్యూస్:** ఈనెల 28 న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెషీ అధికారులు మాత్రమే మొగల్తూరు వస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ తెలిపారు. మొగల్తూరులో చేపట్టాల్సిన అభివృద్ధి, మౌలిక వసతులు పై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెషీ అధికారులు వచ్చి వినతులు స్వీకరిస్తారని ఆయన అన్నారు. గ్రామస్థులు నుండి వినతులు స్వీకరించి వాటిని దశాల వారీగా పరిష్కరిస్తారని అయన వివరించారు. పవన్ మొగల్తూరు వస్తున్నారనే ప్రచారంలో వాస్తవం లేదని నాయకర్ తెలిపారు.

## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానం లభించడం లేదని పలువురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఎక్కువమంది ఉద్యోగులు కొత్తగా రావడంతో సమాధానాలు కూడా వారి దగ్గర లభించడం లేదు. ఈ సందర్భంగా సీనియర్ కౌన్సిలర్ వైకేఎస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి మున్సిపాలిటీలో అభివృద్ధి లేదని దీనికి కమీషనరే బాధ్యత వహించాలని అన్నారు.

వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని మాట్లాడుతూ అభివృద్ధిలో వెనకబడి ఉన్నామని అన్నారు. ప్రజలు మమ్మల్ని నెగ్గించి వార్డు అభివృద్ధికి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని పంపించారని ఏమి చేయలేని స్థితికి చేరామని ఆవేదన వ్యక్తం చేశారు. పలు సమస్యలపై కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు చెప్పారు.